# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం **తెలంగాణ ప్రాంతీయం**

02 సెప్టెంబర్ 2024


# పొంగి పొర్లుతున్న వాగులు



## పలు గ్రామాలకు రాకపోకలు అంతరాయం

**చేవెళ్ల సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):**
బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వానలు కురుస్తున్నాయి. శనివారం రాత్రి నుంచి భారీ వర్షాలు కురుస్తున్నడంతో చేవెళ్ల నియోజకవర్గం లోని వాగులు వంకలు కాలువలు ఉధృతంగా పొంగిపోతున్నాయి. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం కురుస్తున్న వర్షాలకు వాగులు కాలువలు వంకలు పొంగి పొంగిపోవడంతో పలు గ్రామాలలకు రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఎడతెరిపిగా కురుస్తున్న వానలకు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం కలిగింది.చాలాచోట్ల పంటలు నీటమునిగాయి. చేవెళ్ల నియోజకవర్గంలోని చేవెళ్ల మండలం దేవరంపల్లి గ్రామం ఈసీ వాగు పైనా వున్నా కల్వర్ట్ పైనుంచి వరద పొంగి ఉధృతంగా ప్రవహిస్తుంది. పామేన గ్రామం వాగు పైనుంచి పొంగిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య పర్యటించి ఎలాంటి సమస్యలు ఎదురవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కౌకుంట్ల తలారం, మధ్యలో ఉన్న పెద్ద వాగు పైనుంచి వరద ఉప్పొంగి ప్రవహించడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చేవెళ్ల పోలీసులు అధికారులు రాకపోకలను నిలిపివేశారు. ఎలాంటి ప్రమాదం జరగకుండా భారీకేట్లను ఉంచి గస్తి కాశారు.

-మిగతా 2లో



# వానలతో అప్రమత్తంగా ఉండాలి

## ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):**
గత మూడు రోజులుగా ఎడతెరిపిగా కురుస్తున్న వానలకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.ఆదివారం చేవెళ్ల నియోజవర్గం లో కురుస్తున్న వర్షాలకు, పలు గ్రామాలలో వర్షాల కారణంగా ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులను పర్యవేక్షించారు. షాబాద్ మండలం నాగర్ గూడ ఈ సీ వాగు ను పరిశీలన చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, పర్యవేక్షించారు. ప్రజలు ఎవరూ బయటికి రావద్దని, శిథిలాబాద్ బస్సులో ఉన్న ఇంటిలో ఎవరు ఉండకూడదని, ప్రభుత్వ భవనాలలో ఉండాలని కోరారు. ఇనుప కరెంటు పోల్స్, స్విచ్ బోర్డ్‌లను ముట్టుకోకుండా జాగ్రత్తలు పాటించాలని, వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చెట్ల కింద ఉండరాదని, వాగులు ఒప్పొంగి ప్రవహిస్తున్న సమయంలో వాహనదారులు వాగులు దాటి ప్రయత్నం చేయకూడదని కోరారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వెంకటేష్, నాయకులు రాం ప్రసాద్, నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపు తప్పి త్రీవగాయలు

**ఆళ్లపల్లి సెప్టెంబర్ 1 నినాదం న్యూస్**
ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రాయపాడు గ్రామానికి చెందిన తాటి వసంతరావు మండల కేంద్రం నుండి రాయపాడు వెళుండగా తిర్లాపురం క్రాస్ వద్ద బైక్ అదుపుతప్పి కింద పడడంతో త్రీవ గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో ఉన్న అతని చూసి తిర్లాపురం యువకులు పోలీస్ 100కు డయల్ చేశారు.

వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 108 కు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న 108 క్షతగ్రాంతుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు.



## శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌లో

# ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి

## - ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి కోరిన, శంకర్పల్లి వాసులు

**చేవెళ్ల సెప్టెంబర్ 01 (నినాదం న్యూస్):**
రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లి మున్సిపాల్టీ, మండల పరిధిలో రవాణా సౌకర్యాలు మరింత సౌకర్యవంతంగా ఉండేందుకు పూర్తి సహకారం అందించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డిని మండల మున్సిపాలిటీ బిజెపి నాయకులు కోరారు. ఆదివారం శంకరపల్లి మండల నాయకులు మున్సిపాలిటీ పరిధి నాయకులు హైదరాబాద్ నగరంలో ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్పల్లి రైల్వే స్టేషన్ ద్వారా కంది ఐఐటీ విద్యార్థులకు, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, -మిగతా 2లో



# సూపర్ మాక్స్ కార్మికుల ఆకలి కేకలు ఎప్పుడు తీరెనో, ఆదుకునే నేత ఎవరో

**- మరణించిన కార్మికులకు కంపెనీలో శ్రద్ధాంజలి ఘటించిన సూపర్ మాక్స్ కార్మికులు**



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 1 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని సూపర్ మాక్స్ బ్లేడు కంపెనీ గత రెండు సంవత్సరాలుగా అక్రమ లాక్ ఔట్ కొనసాగుతున్నది. కంపెనీ లాక్ అవుట్‌తో 1000 మంది కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారు. ఈ క్రమంలో సుమారు 27 మంది కార్మికులు ఆర్థిక,ఆరోగ్య సమస్యల కారణంగా మరణించారు. మరణించిన కార్మికులకు ఆదివారం వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కార్మికులు శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మరణించిన కార్మికుల కుటుంబాలకు, ఉపాధి కోల్పోయిన కార్మికులకు రావలసిన బకాయిలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. మా సమస్యలను గత ప్రభుత్వం దృష్టికి,స్థానిక ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతము తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్నా మాకు మేలు చేస్తారనే అభిప్రాయంతో,నమ్మకంతో కార్మికులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపర్ మక్స్ కంపెనీ అకారణంగా లాకౌట్ చేయడం పై సమగ్ర విచారణ జరిపి కార్మికులకు న్యాయం చేస్తారని వేయికళ్లతో ఎదురుచూస్తున్నామని కార్మికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భరద్వాజ్,ఈశ్వర్ రెడ్డి,దయాకర్,ఖాసీమ్,రామ చంద్రా రెడ్డి,అప్పారావు,సూర్య, నారాయణ,రాజు,రవికుమార్,గోపాల్ రెడ్డి,సియచ్.శ్రీనివాస్,గణనాథ్ లతో పాటుగా అనేక మంది కార్మికులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌లో

# ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి



(మొదటిపేజీ తరువాయి..)

ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ఉద్యోగులకు, కుటుంబ సభ్యులకు, ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని. అన్నారు. రైల్వే రవాణా విషయంలో ఉన్న ఏకైక రైల్వే స్టేషన్ శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ అనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, రైల్వే అధికారులు స్పష్టమైన నిర్ణయం తీసుకునే విధంగా ప్రస్తుత సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించాలని ఎంపీని వారు కోరారు. రైల్వే స్టేషన్‌లో బీజాపూర్, వాడి ప్యాసింజర్, హుబ్లీ టు సికింద్రాబాద్, ఎల్‌టీటీ ట్రైన్‌లకు శంకర్‌పల్లి రైల్వే స్టేషన్‌లో స్టాప్ లేకపోవడం వల్ల ప్రతినిత్యం రాకపోకలు నిర్వహించుకునే ఉద్యోగులు వ్యాపారులు విద్యార్థులు రోజువారి పనులు నిమిత్తం హైదరాబాద్ నగరంతో రాకపోకలు నిర్వహించుకునే అనేకమంది అనేక రకాల ఇబ్బందులను గురవుతున్నారని, ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను విన్న ఎంపీ వెంటనే రైల్వే జీఎంతో మాట్లాడి పైన సూచించిన ట్రైన్లు అన్ని కూడా శంకర్‌పల్లి రైల్వే స్టేషన్ లో ఆగేటట్లు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని బిజెపి నాయకులు తెలిపారు. ఎంపీని కలిసిన వారిలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాములు గౌడ్, మున్సిపాల్టీ భాజపా ఇన్చార్జ్ వాసుదేవ్, సీనియర్ నాయకులు పరమేశ్వర్ రెడ్డి, మండల భాజపా ఉపాధ్యక్షుడు వెంకటయ్య, మాజీ మండల అధ్యక్షులు నర్సింలు, నాయకులు బయన్న పాల్గొన్నారు.

# పొంగి పొర్లుతున్న వాగులు



ఏట్ల ఎర్రవల్లి వాగు ను పర్యవేక్షించిన చేవెళ్ల ఏసీపీ కిషన్



కౌకుంట్ల తలారం ఆగు వద్ద పోలీసుల పహారా..

(మొదటిపేజీ తరువాయి..)



పామేన వాగును పర్యవేక్షించిన ఎమ్మార్వో కృష్ణయ్య

శంకర్పల్లి మండలం ప్రొద్దుటూరు వద్ద ఉన్న ఈసీ వాగు బ్రిడ్జిపై నుంచి వరద పొంగ ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. షాబాద్ మండలం ఎట్ల ఎర్రవల్లి గ్రామం వాగు పొంగి పొల్లడంతో రాకపోకలు నిలిచిపోయాయి. చేవెళ్ల ఏసిపి కిషన్, పోలీసు అధికారులు పర్యవేక్షించి రాకపోకలను నిలిపివేశారు. గ్రామస్తులు ఎవరు వాగులో వద్దకు రావద్దని సూచించారు. నాగర్ కూడా వద్ద ఈసీ వాగు ఉప్పొంగి ప్రవహిస్తున్నది, అటుగా వెళ్లే వాహనదారులు ప్రయాణికులు, వరద నీటిని చూసి సందడి చేశారు. ఎడతెరిపిగా కురుస్తున్న నేపథ్యంలో చేవెళ్ల ఏసీబీ కిషన్, ఎమ్మార్వో కృష్ణయ్య మాట్లాడుతూ ఎడతెరిపిగా కూర్చున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తలు పాటించి అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే నే బయటికి రావాలని సూచించారు. రైతులు, చిన్నపిల్లలు కరెంటు పోల్ ను ముట్టుకోకూడదని, వర్షాలు కురుస్తున్న సమయంలో చెట్ల కింద నిల్చకూడదని,శిథిలా వ్యవస్థలో ఉన్న ఇంటిలో ఉండకుండ ప్రభుత్వ భవనాలలో ఉండాలని, అన్నారు. వాగులు ఉప్పొంగిపొలుతున్న సమయంలో వాహనదారులు రోడ్డును దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసర పరిస్థితులలో పోలీస్ సిబ్బందికి అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడడంతో గత మూడు రోజులుగా ఎడతెరిపి వానలు కురుస్తుండడంతో వాగులో వంకలు పొంగి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల - తలారం గ్రామాల మధ్య ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో ప్రమాదాలు జరగకుండా రెండు గ్రామాల మధ్య రాకపోకలను చేవెళ్ల పోలీస్ అధికారులు నిలివేశారు వాగు వద్ద పోలీసులు పహారా కాస్తున్నారు.



నాగర్ గూడ వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న ఈసీ వాగు

## పాలేరు వాగు ఉగ్రరూపం...

**- పలు కుటుంబాలను ఖాళీ చేయించిన అధికారులు...**

**- కోదాడలోని పునరావాస కేంద్రానికి తరలింపు...**

**- కోదాడ, సెప్టెంబర్ 1(నినాదం న్యూస్):**



పాలేరు వాగు ఉగ్రరూపంగా దాల్చింది. వరద తీవ్రత అంతకంతకు పెరుగుతుంది. వాగుకు ఆనుకొని ఉన్న గొండ్రియల గ్రామంలోకి వరద నీరు చేరింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అప్రమత్తమైన అధికారులు కోదాడ ఆర్డిఓ ,ఎంపీడీవో, సిఐ గ్రామంలో పర్యటించారు. పలు కుటుంబాలను కోదాడ పట్టణంలోని పునరావాస కేంద్రం సిసి రెడ్డి పాఠశాలలోకి తరలించారు.